# కీర్తన 49

ప్రధాన గాయకునికి. కోరహు కుమారులు చేసినది. గీతము.

సర్వజనులారా ఆలకించుడి.
2 సామాన్యులేమి సామంతులేమి ధనికులేమి దరిద్రులేమి లోకనివాసులారా, మీరందరు ఏకముగా కూడి చెవియొగ్గుడి.
3 నా నోరు విజ్ఞానవిషయములను పలుకును నా హృదయధ్యానము పూర్ణవివేకమును గూర్చినదైయుండను.
4 గూఢార్థముగలదానికి నేను చెవియొగ్గెదను సితారా తీసికొని నా మరుగు మాట బయలుపరచెదను.
5 నాకొరకు పొంచువారి దోషకృత్యములు నన్ను చుట్టుకొనినప్పుడు ఆపత్కాలములలో నేనేల భయపడవలెను?
6 తమ ఆస్తియే ప్రాపకమని నమ్మి తమ ధన విస్తారతనుబట్టి పొగడుకొనువారికి నేనేల భయపడవలెను?
7 ఎవడును ఏ విధముచేతనైనను తన సహోదరుని విమోచింపలేడు
8 వాడు కుళ్లు చూడక నిత్యము బ్రతుకునట్లు వాని నిమిత్తము దేవుని సన్నిధిని ప్రాయశ్చిత్తము చేయగలవాడు ఎవడును లేడు
9 వారి ప్రాణవిమోచన ధనము బహు గొప్పది అది ఎన్నటికిని తీరక అట్లుండవలసినదే.
10 జ్ఞానులు చనిపోదురనను సంగతి అతనికి కనబడకుండపోదు మూర్ఖులును పశుప్రాయములును ఏకముగా నశింతురు.
11 వారు తమ ఆస్తిని ఇతరులకు విడిచిపెట్టుదురు తమ యిండ్లు నిరంతరము నిలుచుననియు తమ నివాసులు తరతరములకు ఉండుననియు వారనుకొందురు తమ భూములకు తమ పేళ్లు పెట్టుదురు.
12 ఘనతవహించినవాడైనను మనుష్యుడు నిలువజాలడు వాడు నశించుమృగములను పోలినవాడు.
13 స్వాతిశయ పూర్ణులకును వారినోటిమాటనుబట్టి వారి ననుసరించువారికిని ఇదే గతి
14 వారు పాతాళములో మందగా కూర్చబడుదురు మరణము వారికి కాపరియై యుండును ఉదయమున యథార్థవంతులు వారి నేలుదురు వారి స్వరూపములు నివాసములేనివై పాతాళములో క్షయమైపోవును.
15 దేవుడు నన్ను చేర్చుకొనును పాతాళ బలములోనుండి ఆయన నా ప్రాణమును విమోచించును. (సెలా)
16 ఒకడు ధనసంపన్నుడైనప్పుడు వాని యింటి ఘనత విస్తరించునప్పుడు భయపడకుము.
17 వాడు చనిపోవునప్పుడు ఏమియు కొంచుపోడు. వాని ఘనత వానివెంట దిగదు.
18 –నీకు నీవే మేలు చేసికొంటివని మనుష్యులు నిన్ను స్తుతించినను, తన జీవితకాలమున నొకడు తన్ను పొగడుకొనినను, అతడు పితరుల తరమునకు చేరవలెను. వారు మరి ఎన్నడును వెలుగు చూడరు.
20 ఘనతనొంది యుండియు బుద్ధిహీనులైనవారు, నశించు జంతువులను పోలియున్నారు.

# Psalms 49

To the chief Musician, A Psalm for the sons of Korah.

1 Hear this, all ye people; give ear, all ye inhabitants of the world:

2 Both low and high, rich and poor, together.

3 My mouth shall speak of wisdom; and the meditation of my heart shall be of understanding.

4 I will incline mine ear to a parable: I will open my dark saying upon the harp.

5 Wherefore should I fear in the days of evil, when the iniquity of my heels shall compass me about?

6 They that trust in their wealth, and boast themselves in the multitude of their riches;

7 None of them can by any means redeem his brother, nor give to God a ransom for him:

8 (For the redemption of their soul is precious, and it ceaseth for ever:)

9 That he should still live for ever, and not see corruption.

10 For he seeth that wise men die, likewise the fool and the brutish person perish, and leave their wealth to others.

11 Their inward thought is, that their houses shall continue for ever, and their dwelling places to all generations; they call their lands after their own names.

12 Nevertheless man being in honour abideth not: he is like the beasts that perish.

13 This their way is their folly: yet their posterity approve their sayings. Selah.

14 Like sheep they are laid in the grave; death shall feed on them; and the upright shall have dominion over them in the morning; and their beauty shall consume in the grave from their dwelling.

15 But God will redeem my soul from the power of the grave: for he shall receive me. Selah.

16 Be not thou afraid when one is made rich, when the glory of his house is increased;

17 For when he dieth he shall carry nothing away: his glory shall not descend after him.

18 Though while he lived he blessed his soul: and men will praise thee, when thou doest well to thyself.

19 He shall go to the generation of his fathers; they shall never see light.

20 Man that is in honour, and understandeth not, is like the beasts that perish.